## FLC IN-GATHERING SERVICE - 2025

## స్వస్థత కలిగించే దేవుని సమాధానంను ప్రపంచంలోని అందరితో పంచుకోనుట.

ఫెలోషిప్ ఆఫ్ ది లీస్ట్ కాయిన్స్(కనిష్ఠ నాణెపు సావాసం, FLC) ఆత్మీయ సమ్మేళన ఆరాధన అనునది ఇంటర్నేషనల్ కమిటీ ఫర్ ది ఫెలోషిప్ ఆఫ్ ది లీస్ట్ కాయిన్ (ICFLC) నుండి సూచించబడిన మార్గదర్శకాలను అనుసరించి చేయడం జరుగుతుంది. ఈ ఆరాధనలో స్థానిక సంఘముల మహిళ సమాజాలు తమకు అనుకూలమైన విధముగా వివిధ మార్గాల (ఉదా. నాటకీకరణ, సందేశం, ప్రదర్శన, చిన్న సమూహ చర్చలు మొదలైనవి) ద్వారా ఆరాధనను నడిపించవచ్చును. అలాగే, ఈ ఆరాధనలో వివిధ నాయకులు తమ ఆలోచనలతో ప్రోత్సహించడానికి మరియు విస్తృత భాగస్వామ్యాన్ని కలిగి ఉండుటకు అవకాశం ఉంది.

FLC ఆధ్వర్యంలో నిర్వహించే ఈ ఆత్మీయ సమ్మేళన ఆరాధన యొక్క ప్రత్యేక ఆరాధన క్రమమును ప్రతి సంవత్సరం జూలై నెలలో రూపొందించి ప్రచురించిస్తారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ నెల నుండి ఏడాది పాటు వివిధ సమూహాల అవసరాలకు అనుగుణంగా FLC ఆత్మీయ సమ్మేళన ఆరాధనను నిర్వహించుకొనుటకు FLCకి అనుబంధ ప్రాంతీయ సార్వత్రిక క్రైస్తవ భాగస్వాములకు, వివిధ సంఘ సంస్థలకు (Denomination), మహిళా సమాజాలకు మరియు స్థానిక సంఘాలకు పంపిణీ చేస్తారు.

ఈ సంవత్సరం FLC ఆత్మీయ సమ్మేళన అంశంను సర్కిల్ ఆఫ్ ప్రేయర్ (CoP) వాల్యూమ్. 28 అను పుస్తకము ద్వారా స్ఫూర్తి పొంది నిర్ణయించుట జరిగినది. ఈ సంవత్సర అంశం " స్వస్థత కలిగించే దేవుని సమాధానంను ప్రపంచంలోని అందరితో పంచుకోనుట." దేవుడు ఎంతో ప్రేమించే మన ప్రపంచం దేవునిని చాలా బాధిస్తోంది. స్వస్థపరిచే మరియు బాగుచేసే క్రీస్తు శాంతి అను వరముతో నింపబడిన మనం, ఈ బహుమతిని మన ప్రపంచంలో పంచుకోని మార్పు కొరకు నిలబడాలని అని సారాంశమైయున్నది.

పర్యావరణ సంక్షోభం, యుద్ధాలు మరియు సంఘర్షణలు మరియు స్త్రీల పట్ల వివక్షత మరియు హింసా పూర్వక అఘాయిత్యాలు అనేవి ఈ థీమ్ ద్వారా మనం పరిష్కరించాలనుకుంటున్న మూడు సమస్యలు. ఈ సమస్యల వల్ల బాధను అనుభవిస్తూ, తమ గళాన్ని వినిపించలేని నిస్సహాయుల దుఃఖమును మరియు వారి అంతరంగాన్ని వినడానికి మరియు వారు తమ మానసిక సంఘర్షణకు తెలిపే వీలును కల్పించుటకు దేవుని సమాధాన రాయబారులముగా పరిశుద్ధాత్మ ద్వారా నడిపించే వాడుతున్నాము.

ఈ ఆత్మీయ సమ్మేళనం ఆరాధన క్రమంతో పాటు మీ యొక్క స్వీయ అనుభవాలు, అభిప్రాయాలను తెలుపుటకు ICFLC సాదరంగా ఆహ్వానిస్తూ ఎంతో అభినందిస్తుంది. దయచేసి అభిప్రాయాన్ని మరియు భాగస్వామ్యాన్ని icflcph@gmail.com కు పంపించకలరని మనవి.

మీ ఆరాధన అర్థవంతంగా, స్ఫూర్తిదాయకంగా మరియు ప్రేరణాత్మకంగా ఉండాలని ఆకాంక్షిస్తున్నాము.

**కొద్ది నిమిషముల మౌనం**

**స్వాగతించుట**

**శుభములు తెలియజేయుట**

**నాయకురాలు**: ఈ ఆత్మీయ సమ్మేళన ఆరాధన అనేది ప్రతి సంవత్సరం సెప్టెంబర్‌లో సాధారణంగా జరిగే FLC సహచరులు, మద్దతుదారులు, భాగస్వాములు మరియు సహచరుల సమావేశం, ఈ ఆరాధన ప్రత్యేకంగా ICFLC ద్వారా నిర్ణయించిన అంశం పై ఆధారపడి జరుగుతుంది. అదే విధంగా ప్రతి ఒక్కరు ఈ సంవత్సరంలో తాము జారీచేసిన కనిష్ట నాణెములను దేవుని యెదుటకు తీసుకుని వచ్చి ఆశీర్వాదము పొందుకొనుటకును నిర్ణయించబడినది. ఈ FLC ఆత్మీయ సమ్మేళన ఆరాధన అనునది ఒకరి పట్ల ఒకరికి ఉన్న బాధ్యతను జ్ఞాపకం చేసుకుంటూ ఒకరితో ఒకరు కలిసి నడిచే మరియు దేవునితో సఖ్యత కాలికి న్యాయం, శాంతి మరియు సయోధ్య ప్రపంచానికి నిర్మించుటకు మన వంతు మనం ప్రయాసపడుట.

**ఆహ్వానం:**

**నాయకురాలు:**

జీవాదిపతియైన దేవుని యొద్దకు రండి!

పేద, నిరుపేద ప్రజల కోసం వారితో నిలబడేందుకు రండి.

స్వేచ్ఛ కోరకు పోరాడుతున్న వారితో కలిసి పోరాటం చేయుటకు రండి.

న్యాయాన్ని వ్యతిరేకించే వారిని ఎదుర్కొనుటకు కలిసి రండి

సజీవుడైన మరియు ప్రేరణ కలిగించే దేవుని యొద్దకు రండి!

**కొద్ది నిమిషముల మౌనం**

**శ్రమ మరియు అంగలార్పు అనుభవిస్తున్న వారి కొరకు ప్రార్థన**

**నాయకురాలు:** ఈ దౌర్జన్య / హింసాత్మక పరిస్థితుల నుండి తప్పించుకొని ఎక్కడికి వెళ్లగలను?

**మొదటి స్వరం**: ఒకవేళ నేను మనీలా వెళ్ళితే, అక్కడ స్థానికంగా నివసించే ప్రజలను చంపి భయభ్రాంతులకు గురిచేస్తున్న పరిస్థితి ఆ దేశమంతా ఉన్నది.

**రెండవ స్వరం**: ఒకవేళ నేను జోహనెస్ బర్గ్ వెళ్ళితే, అక్కడి పట్టణాల్లో హింసను ప్రేరేపించే ఆత్మ ప్రజలందరిలో వ్యాపించింది.

**మూడవ స్వరం**: ఒకవేళ నేను మిన్నెయపోలిస్, లూయిస్ విల్లె, లేదా రియో డీ జనైరో వెళ్ళితే, అక్కడి రోడ్ల పై రక్తం ఏరులై పారుతూ మన కన్నులకు ఆశ్చర్యం కలిగిస్తుంది.

**నాలుగవ స్వరం**: ఒకవేళ నేను జమైకా దేశంనకు వెళ్ళితే, అక్కడ సమాజంలో అణగారిన వర్గాల పట్ల చూపే వివక్ష మరియు హింసాత్మక ఘటనలు మన ఊహకు అందవు.

**ఐదవ స్వరం**: ఒకవేళ నేను ఐరోపా ఖండంనకు వెళ్ళితే, ఆయా దేశాలకు శరణార్థులుగా ఆశ్రయం కోరి వచ్చిన వారిని తిరస్కరించి వారిని వెనక్కి పంపడం ఐరోపా ఖండ వాసుల మానవత్వం లేని విధానము తెలుపుతుంది.

**నాయకురాలు:** ఈ సమయంలో మీ లో ఎవరైనా స్థానికంగా ఇటువంటి అమానవీయ, హింసాత్మక సంఘటనల వల్ల బాధను అనుభవించిన, అనుభవిస్తున్న సంఘంతో పెంచుకొని ఆదరణ పొందుటకు ఆహ్వానిస్తు ఉన్నాను.

**కొద్ది నిమిషముల మౌనం**

**ఆరాధించువారు (అందరూ): అసాంఘిక కార్యకలాపాల ద్వారా హింసాత్మక సంఘటనలకు గురియౌతున్న ఈ ప్రదేశాలను గూర్చి ఎలా ప్రార్థించాలి? వర్ణాతీతమైన బాధను అనుభవిస్తున్న వారికి ఏమని చెప్పాలి?**

నాయకురాలు: హింసాత్మక సంఘటనలకు గురియౌతున్న ప్రదేశాలకు వెళ్ళుట అనునది "దేవుడే ఉండలా" అని మనల్ని మనం ప్రశ్నించుకుంటూ దేవుని ప్రతినిధులములుగా ఆ ప్రదేశాల్లో బాధను అనుభవిస్తున్న ప్రజల పక్షాన నిలబడడం మరియు అట్టి ప్రదేశాల్లో ప్రార్థించుట తమ జీవితాల్లో ఊహించని పరిస్థితులను ఎదుర్కొంటున్న వారి యొక్క పోరాట పటిమను, ధైర్యంను మరియు స్థైర్యాన్ని కనుగొని వారికి సంఘీభావం తెలుపడం.

**కొద్ది నిమిషముల మౌనం**

**నాయకురాలు:** రామాలో ఒక స్వరం వినిపిస్తోంది —
హిరోషిమాలో, సాల్వడార్‌లో,
తమ పిల్లలను కోల్పోయిన తల్లులు సాంత్వనను తిరస్కరిస్తున్నారు;
పూలతో చేసిన హారములు ఆ నిత్యమైన దుఃఖాన్ని తొలగించలేవు,
యుద్ధ యంత్రాన్ని అసహ్యించుకునే ఆ బాధాకరమైన స్వరాలను మౌనంతో నింపలేవు.

ఒకవేళ, మనలోని హెరోదును అను క్రూరత్వం ను మనం ఎదుర్కొని,
దయతో ఆయుధం తో దానిని శాంతపరచగలిగితే,
మనమే కలిగించిన చీకటి మేఘాలను తొలిగించి
ఒక “శాంతి” గానంగా కట్టిపడేయగలిగే వాళ్ళమేమో.

ఒకవేళ, మన నాయకులు మన కౌగిలిలో ఉన్న పిల్లల కళ్ళలోకి చూడగలిగితే,
వారు వేస్తున్న బాంబులను మరచిపోయి,
యుద్ధ బడ్జెట్లను వదిలివేసేవారు.

ఒకవేళ, ప్రపంచంలోని విడివిడిగా మరియు ప్రత్యేకంగా ఉన్న అన్ని దేశాలు
ప్రేమతో ఒకచోట కలిసిగొన గలిగితే
మేమంతా ఒకే కుటుంబమని, ప్రేమను పంచుకునే హృదయమని తెలుసుకునేవారు.

ఒకవేళ, దేవుని సృష్టి యొక్క అందం మనల్ని ఆశ్చర్యంలో ముంచ గలిగితే,
మన భయాలను, గర్వాన్ని విడిచి
మనం కొత్త జీవితాన్ని ప్రసవించేవాళ్ళమేమో.

**కొద్ది నిమిషముల మౌనం**

**<u>MARIA PUEBLO (కవిత)</u>**

నేను మరియా ప్యూబ్లో
ఈ ప్రపంచంలోని ప్రజలందరి సమిష్టి సంతానం.
నేను భూమిపై స్వర్గాన్ని అనుభవించాలని తపిస్తున్నాను.

నేను దూరప్రయాణం చేశాను —
స్వప్నాలు, దర్శనాల గుండా నడిచాను.
ప్రజల నృత్యం, గీతం, కవితలను నేసే దారముగా ఉన్నాను.
నేను పిల్లలు పాడిన గీతం, అరణ్యాలు హుమ్మరించిన స్వరమును.
నేను స్వేచ్ఛ కోసం మ్రోగిన నృత్యం.
నేను ఆకలితో ఉన్నాను — పేదరికం నన్ను అవమానించింది.
మురికి వాడలలో ఉబికే నీటి ఊటల కోసం దాహంతో ఉన్నాను.
నేను ఉద్యోగం కోల్పోయాను, నా పిల్లలకు ఎందుకని చెప్పలేకపోయాను.

నా దగ్గర సొంత భూమి కాని  బంగారు ధాన్యములు లేవు, అవి నా జీవితంలో ఎన్నడూ రావు.
నేను వేరొకరి చెట్టు నుండి మామిడి పండ్లు ఏరుకున్నందుకు జైలులో ఉన్నాను.

నేను వలసదారిని — చట్టం ప్రకారం "అక్రమము చేసిన వాడను/ దానను".
నేను బంధించబడి, బాధించబడి, మరణానికి దగ్గరయ్యాను —
కానీ నేను న్యాయం కోసం కేకలు వేయడం ఆపలేదు.
నేను నా బంధువులు కాని వారిఅంత్యక్రియల్లో పాల్గొని వారిని కూడా సమాధి చేశాను.
అన్యాయంగా వారి పిల్లలు హతమార్చబడ్డడం వల్ల ఎంతో తల్లుల కన్నీరు నేను విన్నాను

నా ఎముకల్లోకి, నా మాంసంలోకి, నా హృదయంలోకి, నా సత్త్వంలోకి —
ఒక శ్వాస వీచుతోంది… వీచుతోంది… దేవుని ఆత్మ యొక్క ప్రాణం మరియు ప్రేమ.
నా స్మృతిలోకి, నా దృష్టిలోకి, నా పోరాటంలోకి, నా సంకల్పంలోకి —
ఈ గాలి కొత్త జీవాన్ని ఊదుతోంది — నాకు, చాలామందికి, సమస్త సృష్టికీ!

**కొద్ది నిమిషముల మౌనం**

**<u>ఉత్తర ప్రత్యుత్తర పఠనం (Responsive Reading)</u>**

**నాయకురాలు:**
మనం మన వ్యథను నృత్యంలోకి మార్చలేకపోయాము;
మన కన్నీరు నవ్వులోకి మార్చలేకపోయాము;
రాత్రి గడిచిపోయినప్పటికీ ఉదయం రాబట్టలేకపోయాము;
మన శబ్దాలను ఆనందపు కిలకిలలలో విడుదల చేయలేకపోయాము.

**అందరూ**

**దేవా, బాధాసమయాలలో మా మొరను వినుము; మా ఆత్మకు సమాధానం దమచేయుము.**
**ఆహారం, న్యాయం కోసం ఎదురు చూస్తున్న ప్రజలతో ఎప్పుడూ ఉండే దేవా, నీవు వారితో వున్నావు అని నమ్ముతున్నాము. దేవా ఇశ్రాయేలీయులను మేఘంగా ఉండి  రక్షించావు; వెలుగై వారి మార్గాన్ని వెలిగించి నడిపించావు.ఇప్పుడు కూడా, నీ సహాయం కోసం ఎదురు చూస్తున్న పేదల కోసం అదే విధంగా వుండవా?**

**నాయకురాలు:**
మేమంతా ఒక సమూహంగా నీవు కొరకు ఎదురుచూస్తున్నాము.
మేము నిరీక్షణ కలిగి నీ వైపు చూస్తుండగా నీ ప్రేమతో మమ్ముతో బలపరచుము.

మేము శాంతిమయమైన, సమృద్ధిగా ఉన్న భవిష్యత్తు కోసం పోరాటంలో పాల్గొంటు ఉండగా నీ దయ చేత మమ్ముమను పేదరికం, అఘాయిత్యాల నుండి రక్షించుము,

**అందరూ:**

**మా మొరలను విని మాకు సహాయం చేయు దేవా, మేము నిరీక్షణ కలిగి నీ వైపు చూస్తుండగా హింసాత్మక సంఘటనల అనుభవిస్తున్న ద్వారా పీడింప బడుతున్న వారి మొలకలను విని వారికి న్యాయం దయ చేయుము. మేము ఎల్లప్పుడూ ఆకలితో, దాహంతో ఉన్నవారిని గుర్తు చేసుకుంటు, మరియు ఇళ్లు లేని , మరియు చికిత్స కోసం సరిపడా వనరులు లేని రోగుల పట్ల కనికరం కలిగి ఉండుటకు మా హృదయాలను తెరచి నీ ప్రేమ ను మా పొరుగువారికి చూపుటకు సహాయం దయ చేయుము. ఆమెన్**

**కొద్ది నిమిషముల మౌనం**

**<u>సామూహిక ప్రార్థన (అందరు కలిసి)</u>**

**పోరాడుతున్నవారికి, శరణార్థులకు ఆధారమైన దేవా, ఇల్లు, మరియు భద్రత కోల్పోయిన వారికి నీ అపార కరుణను చూపుము. మరియు ఎల్లప్పుడూ భయాందోళనలలో బ్రతుకుతున్న వారిని గుర్తు చేసుకుంటూ ఉండేందుకు మా ఆత్మలను ప్రేరేపించుము.ఇతరుల క్రూరత్వంతో బాధపడుతున్నవారితో నీవు ఉండుము. ప్రపంచం మొత్తం వారిని హింసించిన నీవు వారితో ఎప్పుడూ ఉండి వారి శ్రమల నుండి విడుదల నిచ్చే వాడవని మరియు రక్షణ నిచ్చే వాడవని గ్రహించునట్లు వారికి తోడుగా నుండుము. మేము తెలిసి లేకుండా తప్పు చేసినవారిని క్షమించమని కూడా మనం ప్రార్థిస్తున్నాము. మన ప్రభువును రక్షకుడైన యేసు క్రీస్తు నామమున ప్రార్థించుచున్నాము తండ్రి. ఆమెన్**

**నాయకురాలు:**

మీ జీవితాల్లో సమాధానం స్థితి ని ఏవిధంగా పొందుతారు, కనుగొంటారు లేదా పంచుతారు?

1. కుటుంబం లేదా సమాజంలో శాంతి లేకపోవడానికి కారణమైన పరిస్థితులు/స్థలాలు ఏమిటి?
2. శాంతి లేని పరిస్థితులలో మీరు ఎలా స్పందిస్తారు?
3. మీరు FLC యొక్క దర్శనం అయిన న్యాయం, శాంతి మరియు సమాధానం (justice, peace, reconciliation) ను అనుసరించి నేటి సమాజంలో మీరు ఎలా జీవిస్తుస్తారు?
4. మీ చర్చి/సమూహం మీ సమాజం/దేశంలో శాంతిని నిర్మించడంలో ఎలా సహకరిస్తుంది?
5. ఇప్పటినుంచి, మన ప్రపంచంలో క్రీస్తు శాంతిని పంచేందుకు మీరు ఏం చేయడానికి సంకల్పం తీసుకుంటారు?

*(మీ సంకల్పాన్ని చిన్న కాగితం పైన రాసి, కానుకల సమయంలో ఇవ్వవచ్చు)*

**<u>ప్రసంగం:</u>**

**కనిష్ట నాణెపు సహవాసం (FLC) కానుకల కొరకు ప్రార్ధన:**

**నాయకురాలు:**

మన 'కనిష్ట నాణెం' కానుకలు FLC ద్వారా దేవునితో కలిసి న్యాయం, శాంతి మరియు సమాధానముకై పోరాడుటలో మన ధృడ సంకల్పం కు, నిశ్చయతకు, మరియు మన ప్రార్ధనకు స్పష్టమైన ప్రతీకలుగా ఉన్నవి. ఈ సమయంలో, మీరు మీ 'కనిష్ట నాణెం' కానుకలను పరిశుద్ధ స్థలం(ఆల్టర్) యొద్దకు తీసుకొని వచ్చి సమర్పించమని ఆహ్వానించబడుతున్నారు. అలాగే, మీరు రాసిన మీ సంకల్పాలను కూడా కానుకలతో పాటు ఇవ్వవచ్చును.

**ప్రార్ధన (అందరూ):**

**సృష్టికర్తవైన మా దేవా, నీవు మా జీవితంలో అనుగ్రహించిన శ్రేష్టమైన ఈవులను బట్టి నీకు కృతజ్ఞతలు చెల్లించుచున్నాము. మమ్మల్ని మేము నీ సన్నిధిలో అర్పించుకొనుచున్నాము. దేవా కనిష్ట నాణెపు సహవాసం (FLC) ని గురించి మీకు వందనములు చెల్లించుకహచున్నిము. నీ ప్రేమ ను ఇతరులతో పంచుకోనుటకు అవకాశం FLC ద్వారా కలుగజేసి నందుకు మేము ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాము**

**అన్ని సందేహాలు మరియు పక్షపాతాల నుండి మమ్మల్ని విడిపించమని మేము ప్రార్ధిస్తున్నాము. ఇవ్వడం మరియు స్వీకరించడం యొక్క ఆనందాన్ని మేము తెలుసుకునేలా చేస్తూ మానవజాతితో ఐక్యంగా జీవించడానికి మమ్మల్ని ప్రేరేపించండి.**

**ప్రియమైన దేవా, ఈ కనిష్ట నాణెపు కానుకలను 'ప్రేమకు చిహ్నం'గా అంగీకరించండి. ఈ కానుకల ఇతరుల జీవితాలలో జరిగే ఆదరణను మేము గుర్తు చేసుకొనుటకు సహాయం దయ చేయుము మరియు యేసుక్రీస్తు జీవితం మరియు పునరుత్థానం ద్వారా చూపబడినట్లుగా ఈ సృష్టిలో ప్రతి ఒక్కరిని ప్రేమతో గౌరవించుటకూ పరిశుద్ధాత్మ ను మాకు దయ చేయుము అని ప్రార్ధించుచున్నాము తండ్రి. ఆమెన్.**

<u>**దేవునిని మహిమ పరచుట (Doxology)**</u>

**386- ఆశీరాంబుల్ మామీద**

<u>**విజ్ఞాపన ప్రార్ధనలు:**</u>

***(ప్రజల ప్రార్ధనల కోసం ఎవరికి ఏవైనా అభ్యర్ధనలు ఉంటే అడగవచ్చు. తరువాత, ఎవరో ఒకరు సమూహానికి చెందిన విజ్ఞాపన ప్రార్ధన చేయవచ్చు.)***

<u>**సామూహిక ప్రార్ధన (అందరు కలిసి):**</u>

**ఓ దేవా , మేము స్వార్ధపూరితమైన జీవితాలను జీవిస్తూ మేము ప్రపంచంలోని అనేక సమస్యల నుండి దూరంగా ఉంటాము. మరియు అవి మాకు చాలా పెద్దవిగా, చాలా సంక్లిష్టంగా లేదా మావి కాదుకదా అని అనిపిస్తాయి. మా**

నిర్లక్ష్య వైఖరిని క్షమించు. మేము కట్టుకొన్న మా జీవితాలు, మా ఇళ్ళు, మా సవాళ్లు, మా ఒంటరితనాన్ని మాత్రమే కాకుండా చూడటం ప్రపంచంలో అసాంఘిక కార్యకలాపాలు, హింసాత్మక సంఘటనలతో బాధపడుతున్న వారిని. మీ కళ్ళతో చూడటానికి మాకు సహాయం చేయండి. వారి వర్ణాతీతమైన బాధ అర్థం చేసుకోవడానికి సహాయం చేయండి. మీ ప్రేమను పంచే గుణమును మాకు దయ చేయుము. వారిని చేరుకునే మరియు సంభాషణ చేసే వారముగా ఉండుటకు సృజనాత్మకంగా ఆలోచనలతో వారికి సంఘీభావం వ్యక్తీకరించుటకు మాకు సహాయం చేయండి. నీ న్యాయంను, శాంతి మరియు సమాధానం వారు పొందు లాగున పోరాటం చేయుటకు మాకు శక్తిని దయ చేయుమని మా ప్రభువును రక్షకుడైన యేసు క్రీస్తు నామమున ప్రార్థించుచున్నాము తండ్రి. ఆమేన్.

<u>ముగింపు కీర్తన:</u>

<u>ఆశీర్వాదం (Franciscan Blessing):</u>

నాయకురాలు:

సులభమైన సమాధానాలు, అర్థ సత్యాలు మరియు మానవాతీతమైన సంబంధాల గురించి మీకు విరామం లేని అసౌకర్యాన్ని కలిగించి తద్వారా మీరు ధైర్యంగా సత్యాన్ని వెతుకుటకు ,మరియు మీ హృదయంలో దేవుని ప్రేమను తెలుసుకొనుటకు దేవుడు మిమ్మును ప్రేరేపించును గాక.

అన్యాయం, అణచివేత మరియు ప్రజల దోపిడీపై దేవుడు మీకు న్యాయమైన కోపాన్ని ప్రసాదించి, తద్వారా మీరు ప్రజలందరిలో న్యాయం, స్వేచ్ఛ మరియు శాంతి కోసం అవిశ్రాంతంగా కృషి చేయుటకు దేవుడు మిమ్మును ప్రేరేపించును గాక.

బాధ, తిరస్కరణ, ఆకలి మరియు ప్రతిదాన్ని కోల్పోయిన వారితో కలిసి కన్నీరు కార్చి, తద్వారా మీరు వారిని ఓదార్చడానికి మరియు వారి బాధను ఆనందంగా మార్చడానికి మీ చేయి చాపుటకు దేవుడు మిమ్మల్ని దీవించుగాక.

ఈ లోకంలో మీరు నిజంగా మార్పు తీసుకురాగలరని నమ్మడానికి దేవుడు మీకు తగినంత జ్ఞానంను ప్రసాదించి, తద్వారా దేవుని కృపతో, ఇతరులు చేయలేరని చెప్పుకునే పనిని మీరు చేయగలుగుటకు దేవుడు మిమ్మల్ని దీవించుగాక.

మరియు సర్వోన్నత మహిమ మరియు మన సృష్టికర్త యొక్క దేవుని ఆశీస్సులు,

**మన సోదరుడు, రక్షకుడు అయిన వాక్కు అయిన యేసుక్రీస్తు యొక్క మరియు మన న్యాయవాది మరియు మార్గదర్శకుడు అయిన పరిశుద్ధాత్మని దీవెనలు ఇప్పుడును ఎల్లప్పుడును సదాకాలము మీకు తోడై యుండును గాక! ఆమేన్.**

## అనుబంధం 1

**మా కనిష్ట నాణెముల సహవాస కథ (సృజనాత్మకంగా చదవబడింది లేదా నాటకీయంగా చిత్రీకరించబడింది)**

ప్రత్యామ్నాయం 1:

నాయకురాలు 2: ఫెలోషిప్ ఆఫ్ ది లీస్ట్ కాయిన్ (FLC) ను 1956 లో భారతదేశానికి చెందిన శాంతి సోలమన్ అనే క్రైస్తవ మహిళ రూపకల్పన చేశారు. శాంతి యునైటెడ్ స్టేట్స్ నుండి వెళ్ళిన ప్రెస్బిటేరియన్ మహిళల నేతృత్వంలోని అంతర్జాతీయ మిషన్ బృందంలో భాగం. వారు రెండవ ప్రపంచ యుద్ధంలో అన్యాయానికి గురైన మహిళలను కలవడానికి మరియు వారి మాట వినడానికి ఈ బృందం ఆసియా అంతటా ప్రయాణించింది. హింస మరియు గాయం, లోతైన నొప్పి మరియు అపనమ్మకం యొక్క కథలను బృందం విన్నది.

నాయకురాలు 3: శాంతి మరియు వారి బృందం జపాన్ వెళ్ళినప్పుడు, ముగ్గురు జపనీస్ మహిళలు విమానాశ్రయంలో వారిని కలిశారు. వారు శాంతి మరియు బృందంలోని ఇతరులకు దండలు తెచ్చారు, కానీ వారు అమెరికన్ల కోసం ఏదీ తీసుకురాలేదు. వారు, "మాకు జనరల్ మాక్‌ఆర్థర్‌తో తగినంతగా ఉంది... జట్టులోని అమెరికన్ మహిళలను మేము స్వాగతించడం లేదు." ఆ సందర్శనలో, శాంతి జపాన్ అంతటా, ముఖ్యంగా హిరోషిమాలో విధ్వంసం చూసింది, అక్కడ, 1945లో, యునైటెడ్ స్టేట్స్ సైన్యం ఒక అణు బాంబును ప్రయోగించింది, అది తక్షణమే 80,000 మందిని చంపింది మరియు తరువాత రేడియేషన్ ఎక్స్పోజర్ కారణంగా పదివేల మందిని చంపింది.

నాయకురాలు 4: శాంతి మరియు బృందం ఫిలిప్పీన్స్‌కు వెళ్ళినప్పుడు, వారి చర్చిని పునర్నిర్మించడానికి తమ నగలను అమ్ముతున్న ఫిలిప్పీన్స్ ప్రజలను కలిశారు. జపాన్ ఆక్రమణ సమయంలో అది శిథిలావస్థకు చేరుకుంది. సయోధ్య గురించి సంభాషణలు జరపడానికి జపాన్ నుండి మిషన్ బృందాన్ని స్వీకరిస్తారా అని శాంతి మహిళలను అడిగినప్పుడు, వారు, "మా జీవితకాలంలో కాదు" అని అన్నారు.

నాయకురాలు 5: బృందం దక్షిణ కొరియాకు వెళ్ళినప్పుడు, శాంతి వీసా దరఖాస్తు తిరస్కరించబడినందున ఫిలిప్పీన్స్‌లోనే ఉండిపోయింది. ఆ సమయంలో, భారతదేశం మరియు దక్షిణ కొరియా ఉద్రిక్త దౌత్య సంబంధాలను కలిగి ఉన్నాయి. కొరియా యుద్ధం తర్వాత, ఉత్తర మరియు దక్షిణ కొరియా మధ్య సరిహద్దు వివాదాన్ని పరిష్కరించడానికి తటస్థ ప్రపంచ నాయకుడిగా ఉండాలనే ఐక్యరాజ్యసమితి అభ్యర్థనను భారత ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ అంగీకరించారు. చాలా మంది కొరియన్లు తమ దేశం విభజించబడకూడదనుకున్నప్పటికీ, ప్రధాన మంత్రి నెహ్రూ సరిహద్దు వివాదాన్ని పరిష్కరించారు. కాబట్టి, ఒక భారతీయ పౌరురాలిగా, శాంతి దక్షిణ కొరియాలో స్వాగతించబడలేదు.

నాయకురాలు 6: బాధ, ఆగ్రహం, విభజనలు మరియు సరిహద్దులను అనుభవించిన ఈ కథలను విన్న తర్వాత, శాంతి దేశాలు మరియు ప్రజల మధ్య శాంతి, న్యాయం మరియు సయోధ్య కోసం ప్రార్థించారు. వ్యక్తిగత

క్రైస్తవ మహిళలు ఈ సమస్యల గురించి ప్రార్థించగలిగితే, వారు ప్రపంచవ్యాప్తంగా ప్రజలు మరియు ప్రదేశాలకు ప్రవహించే శాంతి, న్యాయం మరియు సయోధ్య యొక్క అలలను సృష్టించగలరని ఆమె నమ్మింది.

నాయకురాలు 7: శాంతి మరియు వారి బృందం మరొక వ్యక్తితో వివాదంలో ఉన్నప్పుడల్లా ప్రార్థిస్తామని ప్రతిజ్ఞ చేశారు. తమను బాధపెట్టిన వ్యక్తి కోసం ప్రార్థించడానికి వారు కట్టుబడి ఉన్నారు మరియు వారు తమ కోసం ప్రార్థించడానికి కట్టుబడి ఉన్నారు – అవగాహన కోరుకునే మరియు క్షమాపణ అందించే బలం మరియు దయ కోసం. అలాగే, ప్రపంచవ్యాప్తంగా శాంతి, న్యాయం మరియు సయోధ్య కోసం ప్రార్థించడానికి వారు కట్టుబడి ఉన్నారు.

నాయకురాలు 8: ప్రతి ప్రార్థనకు చిహ్నంగా, వారు తమ కరెన్సీలో కనిష్ట నాణెం పక్కన పెట్టడానికి అంగీకరించారు. అన్ని సామాజిక ఆర్థిక హోదా కలిగిన మహిళలు ఉదారంగా ఉండటానికి మరియు ఈ శాంతిని సృష్టించడంలో పాల్గొనడానికి వీలుగా కనిష్ట నాణెం మాత్రమే అందించబడింది.

నాయకుడు 5: నేడు, FLC అనేది శాంతి, న్యాయం మరియు సయోధ్య కోసం ప్రార్థనల యొక్క ప్రపంచవ్యాప్త క్రైస్తవ ఉద్యమం, లింగ సమానత్వం మరియు మానవ గౌరవానికి మద్దతు ఇచ్చే ప్రాజెక్టులకు ప్రార్థనలు మరియు తక్కువ ఖర్చుతో కొనసాగుతున్నాయి.

ప్రత్యామ్నాయం 2 (చిన్న వెర్షన్):

నాయకురాలు 2: ది ఫెలోషిప్ ఆఫ్ ది లీస్ట్ కాయిన్ (FLC) అనేది శాంతి, న్యాయం మరియు సయోధ్య కోసం ఒక ప్రపంచ క్రైస్తవ ప్రార్థన ఉద్యమం. ఈ ఉద్యమం ద్వారా, ప్రపంచవ్యాప్తంగా మహిళలు ఒకరితో ఒకరు సంఘీభావంగా ఉండటానికి ప్రయత్నిస్తారు మరియు శాంతి కోసం ప్రార్థించాలని మరియు పని చేయాలని గుర్తు చేస్తారు.

నాయకురాలు 3: FLC కోసం ఆలోచన భారతదేశ శాంతి సోలమన్‌కు దేవుని నుండి వచ్చిన దర్శనంగా ఉద్భవించింది. శాంతి 1956లో ఆసియా అంతటా ప్రయాణించిన వివిధ దేశాల నుండి ఏడుగురు మహిళలతో కూడిన పసిఫిక్ మిషన్ బృందంలో భాగం. ఈ మిషన్‌ను యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా (PCUSA) ప్రెస్బిటేరియన్ చర్చి మహిళల తరపున డాక్టర్ మార్గరెట్ షానన్ నిర్వహించారు. ఈ మిషన్‌లో, రెండవ ప్రపంచ యుద్ధంలో దుర్వినియోగం మరియు గాయం అనుభవించిన ఆసియా మహిళల నుండి శాంతి కథలను విన్నారు. ఆ సమయంలో భారతదేశం మరియు దక్షిణ కొరియా మధ్య అననుకూల దౌత్య సంబంధాల కారణంగా, శాంతికి దక్షిణ కొరియాకు వీసా నిరాకరించబడింది. కాబట్టి, ఆమె ఫిలిప్పీన్స్‌లో ఉండి తన అనుభవాలు మరియు ఆమె విన్న కథల గురించి ప్రార్థించింది.

నాయకురాలు 4: ఫిలిప్పీన్స్‌లో బృందం ఆమెను కలిసినప్పుడు, శాంతి ప్రతి జాతీయ సరిహద్దును మరియు మానవ నిర్మిత విభజనను అధిగమించడానికి క్రైస్తవ మహిళలు శాంతి కోసం ప్రార్థిస్తున్నారనే తన దృక్పథాన్ని పంచుకుంది. క్రైస్తవ మహిళలందరూ తమ జీవితాల్లో మరియు ప్రపంచవ్యాప్తంగా శాంతి, న్యాయం మరియు సయోధ్య కోసం ప్రార్థించాలని మరియు ప్రతి ప్రార్థనకు చిహ్నంగా ఒక నాణెంను పక్కన పెట్టాలని శాంతి

కోరుకున్నారు. అన్ని సామాజిక ఆర్థిక హోదా కలిగిన మహిళలు ఉదారంగా ఉండటానికి మరియు ఈ శాంతిని నెలకొల్పడంలో పాల్గొనడానికి అవకాశాలు కల్పించడానికి అందరు మహిళలు తమ కరెన్సీలో "కనిష్ట నాణెం" ఇవ్వాలని ఆమె ప్రతిపాదించింది.

నాయకురాలు 5: న్యాయం, శాంతి మరియు సయోధ్య యొక్క ఈ ప్రాజెక్టును ప్రారంభించడానికి వారి ప్రయత్నాలు మరియు వనరులను కలపమని ఆమె ఆసియాలోని క్రైస్తవ మహిళలు మరియు PCUSA నుండి వచ్చిన మహిళలను సవాలు చేసింది. శాంతి సవాలును బృందం స్వీకరించింది మరియు FLC పుట్టింది.